ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 08.08.2025 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి ఉజ్వల పథకం కింద వినియోగదారులకు లక్షిత సబ్సిడీల ను వచ్చే ఏడాది కూడా కొనసాగించాలని కేంద్ర కాబినెట్ నిర్ణయించింది.
2. రాష్ట్రంలో గత బిఆర్ఎస్ హయాంలో జరిగిన అక్రమ ఫోన్ టాపింగ్ కేసు పైన సిబిఐ దర్యాప్తు జరిపించాలని కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు.
3. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకం పేరిట గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆరేళ్లకు పైగా పేదలను మోసం చేసిందని రెవెన్యూ మంత్రి ponguleti శ్రీనివాసరెడ్డి ఈరోజు ఆరోపించారు.
4. నల్గొండ, సూర్యాపేట్, మహబూబాబాద్ వరంగల్, హనుమకొండ తదితర జిల్లాల్లో అక్కడక్కడా వచ్చే 24 గంటల్లో భారీ వర్షాలు కురియవచ్చని వాతావరణ శాఖ తెలియచేసింది.

**CABINET:**

ప్రధానమంత్రి ఉజ్వల యోజన వినియోగదారులకు లక్షిత సబ్సిడీల ను 2025 26 సంవత్సరానికి కూడా కొనసాగించాలని కేంద్ర కాబినెట్ నిర్ణయించింది. 12 వేల కోట్ల అంచనా వ్యయంతో ఈ సబ్సిడీలు కొనసాగించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించినట్లు సమాచార , ప్రసార శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్ న్యూఢిల్లీలో విలేకర్లకు చెప్పారు . 10 కోట్ల 33 లక్షల ఇళ్ళను ఈ పథకం కింద గుర్తించాలని ప్రభుత్వం 14.2 కిలో గ్రాముల సిలిండర్ కు ఏడాదికి తొమ్మిది రీఫిల్స్ వరకు లక్షిత సబ్సిడీ

కింద 300 రూపాయల చొప్పున ప్రభుత్వం ఇవ్వనుంది. మూడు ప్రభుత్వ రంగ మార్కెటింగ్ సంస్థలైన ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, హిందుస్తాన్ పెట్రోలియం సంస్థలకు 30 వేల కోట్ల రూపాయలకు ప్రభుత్వం పరిహారాన్ని కూడా ఆమోదించింది. వంట గ్యాస్ అమ్మకాలపై సబ్సిడీల కారణంగా చమురు సంస్థలకు జరిగే నష్టాన్ని పూడ్చేందుకు పరిహారి చెల్లించాలని క్యాబినెట్ నిర్ణయించింది.

**Bite … vaishnav**

NSD

**BANDI SANJAY:**

రాష్ట్రంలో గత బిఆర్ఎస్ హయాంలో అక్రమ ఫోన్ టాపింగ్ కేసు పైన సిబిఐ దర్యాప్తు జరిపించాలని కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ప్రత్యేక దర్యాప్తు బృందం ప్రస్తుతం జరుగుతున్న దర్యాప్తు పైన ఆయన అప నమ్మకం ప్రకటించారు. ఈరోజు హైదరాబాదులో ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారుల ఎదుట హాజరైన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు . ఫోన్ టైపింగ్ కేస్ కి సంబంధించి సాక్షిగా ఆయన తన వాంగ్మూలాన్ని నమోదు చేశారు. సిట్ దర్యాప్తు పైన తనకు నమ్మకం లేదని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపేందుకు స్వేచ్ఛ ఇవ్వడం లేదని సంజయ్ అన్నారు . కాంగ్రెస్ పార్టీకి , టిఆర్ఎస్ కి మధ్య రహస్య ఒప్పందం కుదిరిందని ఆయన ఆరోపించారు.

**S/B ... SANJAY**

కాంగ్రెస్ ప్రభుత్వం టిఆర్ఎస్ పాలనకు చెందిన వివిధ అంశాలపై కేవలం దర్యాప్తు కమిషన్లు ఏర్పాటు చేస్తుందని ఎటువంటి చర్య తీసుకున్నదని మంత్రి ఆరోపించారు తన ఫోన్ కాల్స్ ను బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నప్పుడు తరచుగా టైపగ్ చేశారని సంజయ్ ఆరోపించారు.

MSL

**SLBC:**

శ్రీశైలం ఎడుమ గట్టు కాలవ పనులను ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేయాలని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ మంత్రి ... ఈ పనులను పునః ప్రారంభించేందుకు ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని ఇంజనీర్లు ప్రాధాన్యతాంశంగా ఈ పనులు చేపట్టాలని చెప్పారు. అనంతరం ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేశారని , వారి సిఫారసు ల ఆధారంగానే పనిని పునః ప్రారంభిస్తున్నారని మంత్రి చెప్పారు. ప్రభుత్వం సమగ్రంగా అత్యాధునిక పరిజ్ఞానం సహాయంతో ఈ ప్రాజెక్టును కొనసాగించాలని నిర్ణయించిందని మొదటి అడుగుగా జాతీయ భూభౌతిక పరిశోధన సంస్థ ఎన్ జి ఆర్ ఐ హేరియో ఎలక్ట్రో మాగ్నెటిక్ సర్వే నిర్వహిస్తున్నది . హెలికాప్టర్

ద్వారా ఏర్పాటు చేసిన పరికరాల ఏర్పాటుతో భూగర్భంలో కిలో మీటర్ల వరకు పరిస్థితిని అంచనా వేయవచ్చునని మంత్రి చెప్పారు.

PN

**SRIDHAR BABU:**

సంగారెడ్డి జిల్లా, రుద్రారంలో తోషిబా ట్రాన్స్ మిషన్ పంపిణి సిస్టమ్స్ సంస్థ ప్రాంగణంలో ముఖ్యమైన పారిశ్రామిక నిర్మాణాలకు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. 177 కోట్ల రూపాయల పెట్టుబడితో EHV పవర్ ట్రాన్స్ ఫార్మర్ ల ప్లాంట్ విస్తరణకు ఆయన శంకుస్థాపన చేశారు. అత్యాధునిక సిఆర్జీవో కోర్ ప్రాసెసింగ్ సెంటర్ తయారీ కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు. దీనిని 65 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించారు.

**PTC, SR**

**EC-ELECTRORAL:**

ఎన్నికల సంఘం తన వెబ్‌సైట్ నుండి రాత్రికి రాత్రే అనేక రాష్ట్రాల ఈ-ఓటర్ జాబితాలను తొలగించిందని పేర్కొంటూ వివిధ సామాజిక మాధ్యమాల్లో వ్యాపించిన వార్తలను ఎన్నికల సంఘం తోసిపుచ్చింది. ఈ వార్త నకిలీదని కమిషన్ తెలిపింది. voters.eci.gov.in వెబ్‌సైట్ ద్వారా 36 రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాలలో ఓటర్ల జాబితాను ఎవరైనా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని కమిషన్ తెలిపింది.

NSD

**break**

**PONGULETI:**

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకం పేరిట గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆరేళ్లకు పైగా పేదలను మోసం చేసిందని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈరోజు ఆరోపించారు. టిఆర్ఎస్ నాయకులు అక్రమంగా లబ్ధిదారుల నుంచి డబ్బు గుంచారని అనంతరం ఎన్నికల్లో అవే ఇళ్లకు వేరే వారికి చూపించి పార్టీ కార్యకర్తలకు ఎంపిక చేసిన ప్రభుత్వ ఉద్యోగులకు కేటాయించాలని ఆయన

ఆరోపించారు. హనుమకొండ జిల్లా బాలసముద్రంలో 592 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఆయన లబ్ధిదారులకు అందచే శారు. ఎమ్మెల్యేలు నాయని రాజేందర్రెడ్డి , నాగరాజు మేయర్ గుండు సుధారాణి, మొదలైన వారి సమీక్షంలో ఆయన గృహ ప్రవేశాలకు హాజరయ్యారు . తమ ప్రభుత్వం పారదర్శకమైన ఎంపిక ప్రక్రియను ఎంచుకున్నదని ఎటువంటి రాజకీయమైన పక్షపాతం లేకుండా పేదలకు ఇల్లు కేటాయించిందని మంత్రి చెప్పారు . రాఖీ పౌర్ణమి కానుకగా మహిళలకు 592 ఇళ్ళను మంత్రి అందజేశారు.

**PTC, HNK**

**GOVERNOR:**

సంస్కృతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని రాజ్ భవన్ లో ఈరోజు నిర్వహించిన సైనికులకు రాఖి కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ విష్ణుదే వర్మ పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో జంట నగరాల్లో వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థినులు సైన్యం నౌకాదళం వైమానిక దళ అధికారులకు రాఖీ కట్టి దేశాన్ని రక్షిస్తున్న వారి పట్ల కృతజ్ఞత , సంఘీభావాన్ని ప్రకటించారు. రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియచేశారు.

**PN**

**TGCSB:**

బాలల లైంగిక దోపిడీ వేధింపులకు సంబంధించిన మెటీరియల్ను పరిశీలించే విషయంలో 151 మంది దర్యాప్తు అధికారులకు సామర్థ్యాల పెంపు శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో భారత బాలల రక్షణ సంస్థ (ICP) తో కలిసి ఈ వర్క్ షాప్ ను విజయవంతంగా నిర్వహించింది. హైదరాబాదులోని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో కేంద్ర కార్యాలయంలో సైబర్ అకాడమీలో ఈనెల ఒకటో తేదీ నుంచి ఏడు రోజుల పాటు ఈ శిక్షణ కార్యక్రమం జరిగింది.

PN

**ASIFABAD:**

15 సంవత్సరాలు దాటిన యువజనులను అక్షరాస్యులుగా చేయడమే లక్ష్యమని విలీన విద్య కమ్యూనిటీ మొబైలైజింగ్ కోఆర్డినేటర్ కటకం మధుకర్ అన్నారు. జాతీయ విద్యా విధానం 2020 లో భాగంగా 15 సంవత్సరాలు దాటిన వారిని అక్షరాస్యలుగా తీర్చిదిద్దడానికి ఉద్దేశించిన "ఉల్లాస్" కు సంబంధించి ఎంఆర్పిలకు జిల్లా స్థాయిలో నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

S/B ... విలీన విద్య కమ్యూనిటీ మొబైల్ఐసింగ్ అధికారి మధుకర్

**పిటిసి, ఆసిఫాబాద్**

**BHADRADRI:**

ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో గురువారం నిర్వహించిన "ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్ & బ్లాక్స్"పై జాతీయ స్థాయి సెమినార్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాల్గొన్నారు. ఈ సెమినార్ లో మునగ సాగుతో ఆదాయ వృద్ధి సాధించడంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని ఆయన తెలిపారు.

PTC, BKGDM

**WEATHER:**

నల్గొండ, సూర్యాపేట్, మహబూబాబాద్ వరంగల్, హనుమకొండ, జనగామ, యాదాద్రీ భువనగిరి, రంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాలో అక్కడక్కడా వచ్చే 24 గంటల్లో భారీ వర్షాలు కురియవచ్చని వాతావరణ శాఖ సూచించింది. అలాగే ఆదిలాబాద్, కొమరమ్ భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షపాతం నమోదు కావచ్చు.

**PN**

**BHUPALAPALLY:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాల్లో ఆహార పదార్థాల నాణ్యత ,మెనూ అమలు పరిస్థితులను స్వయంగా పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేపట్టిన

"Friday Food with Children" కార్యక్రమంలో భాగంగా ప్రతి శుక్రవారం ప్రత్యేక అధికారులు వసతి గృహాలను సందర్శించి విద్యార్థులతో సహపంక్తి భోజనం చేస్తున్నారు.

PTC, BHUPALPALLI

**YADADRI:**

యాదాద్రి భువనగిరి జిల్లాలో వర్షాల కారణంగా మూసీ పరివాహక ప్రాంతాల్లో వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో రాకపోకలపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు.

**PTC, YDD**

**SANGAREDDY:**

నైపుణ్యాభివృద్ధి, శిక్షణలే ఉపాధికి బాటలనీ తెలంగాణ ప్రాంతీయ డైరెక్టరేట్ ఆఫ్ స్కిల్ డెవలప్ మెంట్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ (ఆర్డీఎస్డీఈ) అధికారి వి.వి. సతీష్ రెడ్డి అన్నారు.

PTC, SANGAREDDY

**JANGAON:**

వర్షాల నేపథ్యంలో జాగ్రత్త లు పాటించాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్  జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో కొనసాగుతున్న వర్షాల వల్ల అత్యవసర పరిస్థితులు ఎదురైన వెంటనే స్పందించేందుకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ 24/7 పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

PTC, JANGOAN

**SIRCILLA:**

ముఖ్యమంత్రి సహాయ నిధ కింద  సహాయం పొందడానికి రాష్ట్ర  ప్రభుత్వం మరింత సులభతరం చేసిందని, మానకొండూర్  శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.

PTC, SIRCILLA